క్లుప్తంగా

వైభవంగా బొడ్రాయి మహోత్సవం



పూజల్లో ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ దంపతులు

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం కార్పొరేషన్ రెండో డివిజన్ ఇందిరమ్మ కాలనీలో ఏర్పాటు చేసిన బొడ్రాయి భూలక్ష్మి, మహాలక్ష్మి, పోచమ్మ తల్లి బోనాల కార్యక్రమంలో శనివారం రాత్రి ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ దంపతులు పాల్గొన్నారు. మహిళలు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించారు. కాంగ్రెస్ నాయకులు మడిపల్లి మల్లేశ్, ఆసిఫ్ పాషా, మాజీ కార్పొరేటర్ ఎన్వీ రమణారెడ్డి, ముస్తఫా, పసుల ప్రకాశ్, భక్తులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టాలి

రామగుండం: ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన 420 హామీలు, ఆరు గ్యారంటీలను సత్వరమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20న సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ నిర్వహించనున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు. శనివారం రామగుండంలోని అంబేడ్కర్ కూడలిలో చలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. సంక్షేమ పథకాల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని ఆరోపించారు. న్యూడెమోక్రసీ ప్రతినిధులు కొల్లూరి మల్లేశ్, బొంతు ఆనంద్, ఆరుముళ్ల తిరుపతి, కృష్ణ, పోశం, రామయ్య, మొండయ్య, రాయమల్లు, రాజయ్య, భూమయ్య ఉన్నారు.

డ్రైనేజీల్లో చెత్త వేయొద్దు



పనులు పరిశీలిస్తున్న కమిషనర్ నియాజ్

సుల్తానాబాద్: ప్రజలు డ్రైనేజీల్లో చెత్త, ఇతర సామగ్రి వేయొద్దని మున్సిపల్ కమిషనర్ నియాజ్ కోరారు. పట్టణంలోని పలు కాలనీల్లో చేపట్టిన డ్రైనేజీ పనులను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు డ్రైనేజీల్లో ఎలాంటి పదార్థాలు వేయొద్దని సూచించారు. పరిసరాల పరిశుభ్రత ప్రతీఒక్కరి బాధ్యతగా వ్యవహరించాలని, కాలనీలు శుభ్రంగా ఉంటే ఎలాంటి రుగ్మతలు దరిచేరవన్నారు. అందరూ విధిగా తడి, పొడి చెత్తను వేరుచేసి మున్సిపల్ వాహనంతో వచ్చిన సిబ్బందికి అందించాలన్నారు. మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా అధ్యక్షుడికి సన్మానం



సన్మానిస్తున్న నాయకులు

మంథని: బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డిని శనివారం ఆ పార్టీ మంథని అసెంబ్లీ కోకన్వీనర్ నాంపల్లి రమేశ్ సన్మానించారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మంథని నియోజకవర్గ ప్రభారి పాండు, కన్వీనర్ బిరుదు గట్టయ్య, టౌన్ అధ్యక్షుడు సబ్బని సంతోష్, కమాన్‌పూర్ కన్వీనర్ చిల్వేరు సతీశ్, నాయకులు సామల అశోక్, ఎడ్ల సాగర్ పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

ఎలిగేడు: సహకారం సంఘాల పాలకవర్గం పదవీకాలాన్ని ప్రభుత్వం మరో ఆరునెలలు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో శనివారం ఎలిగేడు సహకార సంఘం కార్యాలయంలో విండో చైర్మన్ గోపు విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యే విజయరమణారావు చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. సీఈవో కేశెట్టి విక్రమ్, డైరెక్టర్లు కొండ తిరుపతిగౌడ్, తీగల కనుకయ్య, తొంటి మధుకర్, తాటిపల్లి రమేశ్‌బాబు, రేవెళ్లి కనుకమ్మ, దాసరి రాజిరెడ్డి పాల్గొన్నారు.

ఉచిత శిక్షణ కోసం దరఖాస్తుల ఆహ్వానం

యైటింక్లయిన్‌కాలనీ: అగ్నివీర్ ఆర్మీ సెలక్షన్ కోసం ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు గోదావరిఖని టూటౌన్ సీఐ ప్రసాద్‌రావు తెలిపారు. 18–21 ఏళ్ల వయసఉస కలిగిన యువతీ యువకులు ఈనెల 16వ తేదీ లోపు గోదావరిఖని టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఉచిత శిక్షణతో పాటు ఉచిత భోజన, నివాస సౌకర్యం కూడా కల్పిస్తున్నామని తెలిపారు. అభ్యర్థులు పదోతరగతి మార్కుల మెమో, ఆధార్‌కార్డు జిరాక్స్ కాపీలతో దరఖాస్తు చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

వ్యర్థ పదార్థాల డంపు అడ్డగింత

- నిరసన తెలిపిన రాములపల్లి గ్రామస్తులు



రాములపల్లి శివారులో వ్యర్థపదార్థాలు



ట్రాక్టర్‌ను అడ్డుకుంటున్న రాములపల్లి గ్రామస్తులు

ఎలిగేడు: మండలంలోని రాములపల్లి వ్యవసాయ వరిపొలాల మధ్య ఖాళీస్థలంలో నాలుగు రోజుల నుంచి సుల్తానాబాద్ పట్టణం నుంచి వ్యర్థాలు, చెత్త చెదారం డంపు చేస్తున్నారు. విషయం తెలుసుకున్న రాములపల్లి గ్రామస్తులు చెత్తచెదారం, వ్యర్థాలు తీసుకువస్తున్న సుల్తానాబాద్ మున్సిపాలిటీ ట్రాక్టర్‌ను జీపీ కార్యదర్శితో కలిసి అడ్డుకుని నిరసన తెలిపారు. కొన్నిరోజులుగా సుల్తానాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని చెత్త, చెదారంతో పాటు చికెన్ వేస్టేజీ వంటి వ్యర్థ పదార్థాలను రాములపల్లి శివారులో డంపు చేయడంతో దుర్వాసనకు చుట్టుపక్కల రైతులు ఇబ్బందులు పడుతున్నారని వారు వాపోయారు. చికెన్ వ్యర్థాలతో కుక్కల బెడద ఎక్కువైందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ కార్యదర్శి హరిబాబు మాట్లాడుతూ రాములపల్లి శివారులో వ్యర్థాలు పడేస్తే గ్రామ పంచాయతీ పరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

తహసీల్ కార్యాలయం ఎదుట ఆందోళన



ఆందోళన చేస్తున్న కుక్కలగూడుర్ గ్రామస్తులు

పాలకుర్తి: ఎల్లంపల్లి ప్రాజెక్టు ముంపు గ్రామమైన కుక్కలగూడుర్ గ్రామస్తులు శనివారం తహసీల్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. ఇటీవల ప్రకటించిన ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ జాబితాలో అర్హులు కాకుండా అనర్హులే ఎక్కువ మంది ఉన్నారని, అర్హులైన తమకు అన్యాయం జరిగిందని విన్నవించేందుకు పలువురు గ్రామస్తులు తహసీల్ కార్యాలయానికి రాగా, తహసీల్దార్ జ్యోతి సిబ్బందితో అడ్డుకుని తమతో దురుసుగా వ్యవహరించారని ఆరోపిస్తూ కార్యాలయం వద్ద రహదారిపై బైఠాయించి నిరసనకు దిగారు. సమస్యను ఆలకించి పరిష్కారానికి కృషి చేయాల్సిన తహసీల్దార్ తమను లోనికి రానివ్వకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. బసంత్‌నగర్ పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని ఆందోళనకారులను శాంతింపజేశారు. చివరకు స్థానిక నాయకుడు తలారీ శంకర్ జోక్యంతో తహసీల్దార్‌కు సమస్యను వివరించారు. జాబితాలో దాదాపు 90మంది అర్హుల పేర్లు రాలేదని తెలిపారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తహసీల్దార్ హామీ ఇచ్చినట్లు కుక్కలగూడుర్ గ్రామస్తులు తెలిపారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం ఇవ్వాలి



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న ఆర్యవైశ్య ప్రతినిధులు

సుల్తానాబాద్/ఎలిగేడు: స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆర్యవైశ్యులకు ప్రాతినిధ్యం కల్పించాలని ఎమ్మెల్యే విజయరమణారావుకు శనివారం ఎలిగేడు మండలం శివపల్లిలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు నలుమాసు ప్రభాకర్ వినతిపత్రం సమర్పించారు. జిల్లా కేంద్రంలో ఆర్యవైశ్య భవనం కోసం రెండెకరాల ప్రభుత్వ భూమి కేటాయించాలని కోరగా, ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు. ఈసందర్భంగా గౌరవాధ్యక్షుడు కోలేటి రమేశ్, అల్లంకి లింగమూర్తి, ఎల్లంకి రాజేందర్, తదితరులు ఎమ్మెల్యేను సన్మానించారు.

ఘనంగా సేవాలాల్ మహరాజ్ జయంతి



పాలకుర్తి: బామ్లానాయక్ తండాలో నివాళి



ఓదెల: లంబాడితండాలో వేడుకలు

పాలకుర్తి: గిరిజనుల ఆధ్యాత్మిక గురువు శ్రీసద్గురు సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు శనివారం మండల పరిధిలోని బామ్లానాయక్ తండాలో ఘనంగా నిర్వహించారు. సేవాలాల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కేశోరాం సిమెంట్ కర్మాగారం ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు బయ్యపు మనోహర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ బదావత్ రాజునాయక్, సారయ్యనాయక్, ఇస్లావత్ సమ్మయ్య నాయక్, లాల్‌సింగ్, తిరుపతినాయక్ తదితరులు ఉన్నారు.

ఓదెల: మండలంలోని లంబాడితండాలో సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. సేవాలాల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. మాజీ సర్పంచ్ గుగులోతు లక్ష్మివస్తంనాయక్, మాజీ ఉపసర్పంచు నిమ్మనాయక్, సింగిల్‌విండో డైరెక్టర్ పర్శ్యనాయక్, బీఆర్‌ఎస్ నాయకులు దేవిలాల్, సేవినాయక్, మల్లమ్మ, ఓదెమ్మ పాల్గొన్నారు.

అలరించిన క్రీడా వార్షికోత్సవం



నృత్యం చేస్తున్న చిన్నారులు

గోదావరిఖని: స్థానిక సింగరేణి ఉన్నత పాఠశాల క్రీడా వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి, హెచ్ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు స్వర్ణలత, రాధిక, శ్రీలత, సుజాత, శశికళ, హెప్సిబా, కుమారస్వామి, శ్రీనివాస్, పూర్ణచందర్, రేష్మ తదితరులు పాల్గొన్నారు.

మహిళా ఉద్యోగులకు కరాటే శిక్షణ



శిక్షణ ఇస్తున్న కరాటే మాస్టర్

గోదావరిఖని: ఆర్జీ–1 ఏరియా జీడీకే–11 గనిలో పనిచేస్తున్న 27మంది మహిళా ఉద్యోగులకు శనివారం మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ ఇచ్చారు. పనిస్థలంలో ఒత్తిడికి గురికాకుండా ఈశిక్షణ ఉపయోగపడుతుందన్నారు. ఎస్ఓటూ జీఎం గోపాల్‌సింగ్, గ్రూప్ ఏజెంట్ చిలుక శ్రీనివాస్, ఎన్విరాన్‌మెంట్ అధికారి ఆంజనేయప్రసాద్, మేనేజర్ మల్లేశం, సేఫ్టీ అధికారి మల్లేశ్, సంక్షేమాధికారి రవీందర్, కరాటే మాస్టర్లు రాజేశం, రాములు పాల్గొన్నారు.


శేషగిరిరావు వర్ధంతి

గోదావరిఖని: ఏఐటీయూసీ వ్యవస్థాపకుడు దేవూరి శేషగిరిరావు వర్ధంతిని శనివారం స్థానిక భాస్కర్‌రావుభవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. నాయకులు మడ్డి ఎల్లాగౌడ్, కవ్వంపల్లి స్వామి, శ్రీను, లక్ష్మీనారాయణ, ఎంఏగౌస్, ప్రకాశ్, మల్లయ్య, రమేశ్‌కుమార్ పాల్గొన్నారు.

తునికాకు సేకరణకు టెండర్లు ఆహ్వానించాలి

మంథని: అటవీ ప్రాంతాన్ని ఆనుకొని ఉన్న గ్రామాల్లో తునికాకును సేకరణకు టెండర్లు పిలువాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేశ్ కోరారు. శనివారం అటవీ క్షేత్రాధికారి కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ రాంప్రసాద్‌కు వినతి పత్రం అందించారు. పేద వర్గాలకు ఆర్థికంగా ఊరటనిస్తున్న తునికాకు సేకరణలో రాష్ట్ర ప్రభుత్వం ఆలస్యం చేయడం సరికాదన్నారు.

కేడీసీసీ బ్యాంక్ సేవలు వినియోగించుకోవాలి



బీమా చెక్కులు అందజేస్తున్న ఏజీఎం అలీ బేగ్

రామగిరి: వినియోగదారులకు కరీంనగర్ జిల్లా సహకార కేంద్రం బ్యాంక్ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని కేడీసీసీ బ్యాంక్ ఏజీఎం మీర్జా ఇంతియాజ్ అలీ బేగ్ కోరారు. మండలంలోని సెంటినరికాలనీ బ్యాంక్‌లో శనివారం పీఎంజేజేబీవై స్కీం ద్వారా ఖాతాదారులైన ఉడుత శంకర్, బండి రమాదేవి నామినీలకు రూ.2లక్షలు, రూ.4లక్షల విలువైలన చెక్కులను బ్యాంక్ మేనేజర్ గాంధీ నాయక్‌తో కలిసి అందజేశారు. వివరాలకు బ్యాంక్ మేనేజర్ 91210 14924 నంబర్‌ను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

• ఎల్‌వోసీ అందజేత

ముత్తారం: మండలంలోని అడవిశ్రీరాంపూర్‌కు చెందిన సొల్లు సాత్విక్ అనారోగ్యంతో హైదరాబాద్ నిమ్స్ అస్పత్రిలో చేరాడు. కాగా అతనికి వైద్యం నిమిత్తం సీఎం సహాయ నిధి నుంచి మంత్రి శ్రీధర్‌బాబు మంజూరు చేయించిన రూ.2.50లక్షల ఎల్‌వోసీని బాధిత కుటుంబానికి హైదరాబాద్ ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో శనివారం అందజేసినట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ తెలిపారు.

• ఆర్థికసాయం అందజేత

కమాన్‌పూర్: మండల కేంద్రానికి చెందిన గుంజపడుగు చిన్న రవి ఇటీవల మృతి చెందాడు. కాగా రవితో కలిసి మండల కేంద్రంలోని జెడ్పీ పాఠశాలలో రవితో పాటు 1992–93లో పదో తరగతి చదివిన మిత్రులు శనివారం అతడి కుటుంబానికి రూ.40వేలు అందజేశారు. తాటిపెల్లి శ్రీనివాస్, కొంతం సత్యం, కోలేటి శేఖర్, గాదె సదయ్య, సాగి ప్రకాశ్, గద్దం శ్రీనివాస్, కుక్క చంద్రమౌళి, మేడ తిరుపతి, లక్ష్మణ్, వెంకటస్వామి పాల్గొన్నారు.

• రైతులకు అందుబాటులో యూరియా

జూలపల్లి: మండల కేంద్రంతో పాటు గ్రామాల్లోని రైతులకు సరిపడా యూరియా నిల్వలు ఉంచినట్లు మండల వ్యవసాయాధికారి ప్రత్యూష తెలిపారు. వరి కలుపులకు ముందు, మొక్కజొన్నకు వేసేందుకు అవసరమైన యూరియా విక్రయ కేంద్రాల్లో ఉన్నట్లు పేర్కొన్నారు. జూలపల్లి పీఏసీఎస్ గోదాంలో 37.02 మెట్రిక్ టన్నులు, తేలుకుంట డీసీఎంఎస్ గోదాంలో 3.06 మెట్రిక్ టన్నులు, సీఎస్‌సీ తేలుకుంటలో 2 మెట్రిక్ టన్నులు, ప్రైవేటు వ్యాపారుల వద్ద 23 టన్నులు పంపిణీకి అందుబాటులో ఉన్నట్లు వెల్లడించారు.

• బ్యాంక్ మేనేజర్‌కు సన్మానం

రామగిరి: మండలంలోని కల్వచర్ల తెలంగాణ గ్రామీణ బ్యాంక్‌లో రెండేళ్ల పనిచేసి బదిలీపై వెళ్తున్న కార్తీక్ చౌదరిని శనివారం ఉమ్మడి కమాన్‌పూర్ మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి, కల్వచర్ల గ్రామస్తులు సన్మానించారు.

• ఉచిత మెగా వైద్య శిబిరానికి స్పందన

జ్యోతినగర్: జమాతే ఇస్లామీ హింద్, పెద్దపల్లి యూనిట్ ఆధ్వర్యంలో శనివారం ఫారాన్ కాంప్లెక్స్‌లో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి స్పందన లభించిందని పెద్దపల్లి అధ్యక్షుడు అబ్దుల్ హై జావిద్ అన్నారు. లయన్స్ క్లబ్ విజన్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షుడు పూదరి దత్తాగౌడ్ సహకారంతో ఫార్చ్యూన్ మెడికేర్ ఆసుపత్రి, న్యూపల్స్ ఆసుపత్రి, శరత్ మ్యాక్సీ విజన్ సౌజన్యంతో నిర్వహించామని తెలిపారు. సుమారు 450 మందికి పరీక్షలు చేశారు. ఎమ్మెల్యే విజయరమణారావు పాల్గొని డాక్టర్ల బృందాన్ని సన్మానించారు. మాజీ జెడ్పీటీసీ గోపగోని సారయ్యగౌడ్, సయ్యద్ మస్రత్, మొహమ్మద్ ఖాలీమొద్దీన్, జావీద్ అలీ అజ్మి పాల్గొన్నారు.

• నేటి నుంచి దరఖాస్తుల స్వీకరణ

సుల్తానాబాద్: ఈనెల 16 నుంచి 28 వరకు సామాజిక కుటుంబ సర్వే నమోదు చేస్తున్నట్లు ఎంపీడీవో దివ్యదర్శన్‌రావు ప్రకటనలో తెలిపారు. కుటుంబ సర్వేలో నమోదు చేసుకోనివారు మండల పరిషత్ కార్యాలయంలోని ప్రజాపాలనా సేవా కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

• వైద్యురాలికి సన్మానం

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీ అల్లూరు గ్రామంలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహించిన డాక్టర్ నీలిమ ఇటీవల బదిలీ అయ్యారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు, ఆసుపత్రి సిబ్బందితో కలిసి శనివారం ఆమెను సన్మానించారు.

• ఆరు గ్యారంటీలు అమలు చేయాలి

జ్యోతినగర్: కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని శనివారం సోలార్ ప్లాంట్ వద్ద చలో హైదరాబాద్ పోస్టర్లను సీపీఐ(యంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు పోస్టర్ ఆవిష్కరించారు. నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తవుతున్నా ఇచ్చిన హామీల అమలులో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఈనెల 20న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. రాయమల్లు, రమేశ్, కుమార్, అజయ్, విజయ్, శ్రీనివాస్, బాలరాజు పాల్గొన్నారు.

• చలో హైదరాబాద్ విజయవంతం చేయండి

యైటింక్లయిన్‌కాలనీ: చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి నరేశ్ కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు, ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆర్జీ–2 ఏరియా యైటింక్లయిన్‌కాలనీలో విధులు నిర్వహిస్తున్న వివిధ సెక్షన్ల కాంట్రాక్ట్ కార్మికులు, నాయకులు శనివారం చేపట్టిన ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈనెల 20న చేపట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. నాయకులు బి.అశోక్, గట్టయ్య, రాజు, రాము, నర్సయ్య, రాయమల్లు, దేశాయ్ నాయక్, వనమాల, నాగరాజు, సుగుణ, రవి, విజయలక్ష్మి, పద్మ, నీలమ్మ పాల్గొన్నారు.

కాంగ్రెస్ అంటేనే మోసాలకు నిదర్శనం



మాట్లాడుతున్న పుట్ట మధు

మంథని: కాంగ్రెస్ అంటేనే మోసాలకు నిదర్శనమని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 24 గంటల ఇసుక పాలసీని తీసుకురావడంపై శనివారం మంథనిలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇది వరకు ఉదయం 6గంటల నుంచి సాయంత్రం 6వరకు ఇసుక రవాణాకు అనుమతి ఉండేదని, ప్రస్తుతం 24గంటల ఇసుక పాలసీని తీసుకువచ్చారన్నారు. ఈ పాలసీ వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటో ప్రజలు గమనించాలన్నారు. మంథని ఎమ్మెల్యే ప్రజలకు ఇచ్చిన మాటలకు సమాధానం చెప్పాలన్నారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఏగోళపు శంకర్‌గౌడ్, నాయకులు శంకర్‌లాల్, రాజుగౌడ్, ప్రకాశ్‌రెడ్డి, తిరుపతి ఉన్నారు.

సింగరేణి వార్తలు

సమష్టిగా ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలి



సన్మానిస్తున్న డైరెక్టర్ ఎల్‌వీ సూర్యనారాయణ

గోదావరిఖని: సమష్టిగా ముందుకు సాగి రక్షణతో కూడిన వార్షిక ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని సింగరేణి ఆపరేషన్స్ డైరెక్టర్ ఎల్‌వీ సూర్యనారాయణ సూచించారు. జీడీకే–1 సీహెచ్‌పీని శనివారం ఆయన సందర్శించారు. సీహెచ్‌పీలోని పని ప్రదేశాలను తనిఖీ చేశారు. లక్ష్యాలకు అనుగుణంగా బొగ్గు రవాణా చేయాలని ఆదేశించారు. సమష్టిగా సాగితేనే వార్షిక లక్ష్యాలు సాధించవచ్చన్నారు. మార్కెట్‌లో బొగ్గు డిమాండ్ పెరిగిన క్రమంలో వినియోగదారుల డిమాండ్‌కు అనుగుణంగా బొగ్గు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఆపరేషన్స్ డైరెక్టర్ మొదటిసారి సీహెచ్‌పీకి వచ్చిన సందర్భంగా ఆర్జీ–1 జీఎం లలిత్‌కుమార్ ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో క్వాలిటీ జీఎం ఖైద్యా, ఎస్‌వోటూ జీఎం గోపాల్‌సింగ్, ప్రాజెక్టు ఇంజనీర్ రమేశ్, సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి తదితరులు ఉన్నారు.

బొగ్గు రవాణా వేగవంతం చేయాలి

గోదావరిఖని: వినియోగదారుల నుంచి బొగ్గుకు డిమాండ్ పెరిగిన నేపథ్యంలో బొగ్గు రవాణా వేగవంతం చేయాలని సింగరేణి ఆపరేషన్స్ డైరెక్టర్ ఎల్‌వీ సూర్యనారాయణ ఆదేశించారు. ఆర్జీ–2 ఏరియా ఓసీపీ–3 సీహెచ్‌పీని శనివారం ఆయన సందర్శించారు. రైల్వే అధికారులతో కలిసి బొగ్గురవాణా తీరును సమీక్షించారు. బంకర్లు, సీహెచ్‌పీలో ఉన్న బొగ్గు నిల్వలను అధికారులతో కలిసి పరిశీలించారు. బాధ్యతలు స్వీకరించాక మొదటిసారిగా సీహెచ్‌పీకి వచ్చిన ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో సౌత్ సెంట్రల్ రైల్వే ఏసీఎం జి.సుచరితరెడ్డి, ఏవో రాజీవ్ మీనా, ఇన్‌చార్జి జీఎం మధుసూదన్, ఏరియా ఇంజినీర్ నరసింహారావు, సీహెచ్‌పీ ఇన్‌చార్జి సదానందం ఉన్నారు.

అన్ని ఏరియాల్లో బీసీలైజన్ ఆఫీసర్లను నియమించాలి



సమావేశమైన సింగరేణి బీసీ నాయకులు

గోదావరిఖని: దేశంలో ఎక్కడాలేని విధంగా రాష్ట్రంలో బీసీ కులగణన, రీసర్వే చేపట్టడంపై సింగరేణి బీసీ చీఫ్ అడ్వైజర్ చిలుక శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. స్థానిక ఆర్‌సీవోఏ క్లబ్‌లో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణిలో బీసీల దీర్ఘకాల సమస్యలు పరిష్కారమయ్యేందుకు మార్గం సుగమం అయ్యిందన్నారు. కొత్తగూడెంలో బీసీ అసోసియేషన్ కోసం క్వార్టర్ అలాట్ చేయడం, నూతన డైరెక్టర్‌లుగా బీసీ వర్గానికి చెందిన ఎల్వీ సూర్యనారాయణ, కొప్పుల వెంకటేశ్వర్లును నియమించడంపై ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అన్ని ఏరియాల్లో బీసీ అసోసియేషన్ కార్యాలయ నిర్వహణ కోసం క్వార్టర్లు అలాట్ చేయాలని, అన్ని ఏరియాలకి లైజన్ ఆఫీసర్లను నియమించాలని తీర్మానం చేశారు. సమావేశంలో అధ్యక్షులు పూస వసంత్‌కుమార్, దేవాచారి, దేవులపల్లి రాజేందర్ పాల్గొన్నారు.

ఎస్‌ఆర్‌ఎఫ్ ఒలింపియాడ్‌లో గాయత్రి విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న యాజమాన్యం

పెద్దపల్లిరూరల్: శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ నిర్వహించిన ఒలింపియాడ్‌లో పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్‌కు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. భూక్యా జశ్వంత్ స్టేట్ 5వ ర్యాంక్, భావన, ఆద్యకు జిల్లా 2వ ర్యాంక్, జంగపల్లి సాత్విక, ఎ.సాత్విక్ తేజ జిల్లా కన్సోలేషన్ బహుమతులు సాధించినట్లు గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ శనివారం తెలిపారు. హన్మకొండలోని కాకతీయ యూనివర్సిటీ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో కేయూ వైస్ ఛాన్సిలర్ ప్రొఫెసర్ తాటికొండ రమేశ్, ఏసీపీ పింగిలి ప్రశాంత్‌రెడ్డి చేతుల మీదుగా వీరికి అవార్డులు ప్రదానం చేసినట్లు తెలిపారు. మ్యాథ్స్ టీచర్ రజియుద్దీన్‌ను అభినందించారు. కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వానికి అండగా సహకార సంఘాలు



మాట్లాడుతున్న జిల్లా డైరెక్టర్ శ్రీగిరి శ్రీనివాస్

సుల్తానాబాద్: ప్రభుత్వానికి అండగా ప్రాథమిక సహకార సంఘాలు నిలుస్తాయని కేడీసీసీబీ ఉమ్మడి జిల్లా డైరెక్టర్ శ్రీగిరి శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనంలో నియోజకవర్గంలోని పలు సంఘాల చైర్మన్లతో శనివారం కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక అధికారుల పాలనతో సంఘం అభివృద్ధి కుంటుపడుతుందని ప్రభుత్వ ఆలోచనతో 6నెలల పదవీకాలం పొడిగింపు నిర్ణయం తీసుకుందని తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా సింగిల్ విండోలు పోటీపడి అభివృద్ధిలో ముందున్నాయని పేర్కొన్నారు. ఏప్రిల్‌లో వరిధాన్యం కొనుగోలు చేయడానికి ఇప్పటి నుంచే సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 130 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఉండగా 108 సంఘాలు లాభాల్లో నడుస్తున్నాయని వెల్లడించారు. సమావేశంలో అప్పన్నపేట, పొత్కపల్లి, చిన్నకల్వల, ఎలిగేడు సొసైటీల చైర్మన్లు చింతపండు సంపత్, ఆళ్ల సుమన్‌రెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, సుల్తానాబాద్ సింగిల్ విండో కార్యదర్శి బూర్గు సంతోష్‌కుమార్, సభ్యులు ముద్దసాని సురేశ్‌రెడ్డి, పన్నాల రామన్న, సురేందర్, లక్ష్మణ్, ఓదెలు సిబ్బంది ఉన్నారు.

సేఫ్టీ మోకులతో గీత కార్మికులకు రక్షణ



అవగాహన కల్పిస్తున్న ఎక్సైజ్ ఎస్సై సాయికుమార్

రామగిరి: కాటమయ్య సేఫ్టీ మోకులు గీత కార్మికులకు రక్షణ కవచంలా పనిచేస్తాయని మంథని ఎక్సైజ్ ఎస్సై సాయికుమార్ అన్నారు. మండలంలోని చందనాపూర్ ఎల్లమ్మ ఆలయం వద్ద శనివారం చందనాపూర్, జల్లారం, మంథని మండలం నాగారం, కన్నాల గ్రామలకు చెందిన గీత కార్మికులకు కాటమయ్య సేఫ్టీ మోకులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తాటిచెట్లపై ఆధారపడి జీవనం సాగిస్తున్న గీత కార్మికులు ప్రమాదాల బారిన పడకుండా సేఫ్టీ మోకులు వినియోగించుకోవాలని సూచించారు. సిబ్బంది రాజేందర్, రఘురాం, శ్రీనివాస్, ట్రైనర్లు పాల్గొన్నారు.

మంకీ గన్‌తో కోతులు పరార్



మంకీ గన్ కొనుగోలు చేస్తున్న రైతులు

కాల్వశ్రీరాంపూర్: కోతులు ఇళ్లలోనే కాదు పొలాల్లో సైతం పంటలను నాశనం చేస్తున్నాయి. వాటిని ఎలా తరిమికొట్టాలో తెలియక సతమతమవుతున్న రైతులకు మంకీ గన్‌లు ఉపయోగపడుతున్నాయి. కాల్వశ్రీరాంపూర్ అంబేడ్కర్ చౌరస్తాలో ఓ వ్యక్తి మంకీగన్‌లు విక్రయిస్తున్నాడు. ఒక్కో గన్‌కు రూ.150 చొప్పున రైతులు కొనుగోలు చేసి పట్టుకెళ్లారు. ఈ గన్‌లో పేలుడు పదార్థం నింపి ఒత్తిడి చేస్తే భారీ శబ్దం వస్తుంది. దీంతో ఆ పేలుడు శబ్ కోతులు పరారవుతున్నాయని రైతులు తెలిపారు.